క్లుప్తంగా

ముగ్గురు ఎస్‌ఐల నియామకం

కోవెలకుంట్ల: పోలీస్ సర్కిల్ పరిధిలోని మూడు స్టేషన్లకు ఎస్‌ఐలను నియమిస్తూ జిల్లా పోలీసు అధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కోవెలకుంట్ల సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న వరప్రసాద్ రుద్రవరం పీఎస్‌కు బదిలీ కాగా ఆ స్థానంలో అన్నమయ్య జిల్లా ముడివేడు ఎస్‌ఐగా పనిచేస్తున్న పి.మల్లికార్జునరెడ్డిని నియమించారు. మండలంలోని రేవనూరు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న రామ్మోహన్‌రెడ్డిని మహానంది పీఎస్‌కు బదిలీ కాగా ఆ స్థానంలో నంద్యాల వీఆర్‌లో ఉన్న భూపాలుడు, సంజామల ఎస్‌ఐ రమేష్‌కుమార్‌రెడ్డిని చాగలమర్రికి బదిలీ చేయగా ఆ స్థానంలో అక్కడ పనిచేస్తున్న రమణయ్యను సంజామల ఎస్‌ఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నారు.

చీరల పంపిణీ

కోవెలకుంట్ల: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు గురువారం చీరలు పంపిణీ చేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని 15 మంది కార్మికులకు సర్పంచ్ మెట్ల సరళ, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యానారాయణరెడ్డి ఆధ్వర్యంలో చీరలు అందజేశారు.

శుభకార్యం

కొలిమిగుండ్ల: కల్వటాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పోసా వెంకటనారాయణరెడ్డి కుమారుడి వివాహం గురువారం స్థానిక షిర్డీసాయి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు కాటసాని ప్రసాదరెడ్డి హాజరై నూతన వధూవరులు విష్ణువర్ధన్‌రెడ్డి, శివానిని ఆశీర్వదించారు.

క్రీడల్లోనూ రాణించాలి

బేతంచెర్ల: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేష్, లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మురళీకృష్ణ, ప్రిసి ఫాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ గురు చరణ్ దాసు అన్నారు. గురువారం పంద్రాగస్టు వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులను ప్రదానం చేశారు.

సౌకర్యాలు కల్పించాలి

డోన్ రూరల్: స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్నా అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించకపోవడం బాధాకరమని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.శివన్న ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఐటీఐ కళాశాలలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేక గర్భిణులు, బాలింతలు , చిన్న పిల్లలు అరకొర వసతుల మధ్య ఇబ్బందులు పడుతున్నారన్నారు. మనోహర్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కోవెలకుంట్ల: సంజామల మండలం ముక్కమల్ల గ్రామానికి చెందిన సుకన్య అనే చిన్నారి వైద్యానికి కోవెలకుంట్లకు చెందిన జనసేన పార్టీ నాయకులు గురువారం ఆర్థికసాయం అందజేశారు. కొన్ని నెలల నుంచి కాలేయ వ్యాధితో బాధపడుతున్న చిన్నారి వైద్యానికి తమ వంతుగా రూ. 20 వేలను చిన్నారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

కార్మికుల సేవలు వెలకట్టలేనివి

అవుకు: పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని అవుకు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మందా గుర్రమ్మ, ఉపసర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి అన్నారు. గురువారం పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు ఆయిల్ బాటిళ్లు, పలు రకాల సబ్బులతో పాటు మరికొన్ని వస్తువులు పంపిణీ చేశారు. అనంతరం సిబ్బంది ఆధ్వర్యంలో కార్మికులను సత్కరించారు.

ఉత్తమ సేవలకు పురస్కారం

కోవెలకుంట్ల/అవుకు/సంజామల/బనగానపల్లె రూరల్: స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కోవెలకుంట్ల మండలంలో పనిచేస్తున్న పలువురు అధికారుల సేవలకు పురస్కారాలు దక్కాయి. ఎంపీడీఓ సయ్యదున్నీసా, మండల వ్యవసాయాధికారి నిరంజన్, ట్రాన్స్‌కో ఏఈ రామ్మోహన్, డిగ్రీ కళాశాల అధ్యాపకుడు రామసుబ్బారెడ్డి, ఏపీఈడబ్ల్యూఎస్ ఐడీసీ ఇంజినీర్ మధుబాబు,అవుకు డిప్యూటీ తహసీల్దార్ పోతుల ప్రసాద్ బాబు, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అశ్విన్ కుమార్, ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వినోద్‌కుమార్, సంజామల హౌసింగ్ ఏఈ బాల చంద్రుడు రోడ్లు, భవనాల శాఖమంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా ప్రశంసాపత్రాలు అందజేశారు. ఇల్లూరుకొత్తపేట గ్రామంలోని బీసీ సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారి డి.మునిరాజు అవార్డు పొందారు.

పిల్లలూ జాగ్రత్త!



రహదారిపై నడుస్తున్న విద్యార్థులు

అవుకు: రామాపురం గ్రామ రహదారిపై విద్యార్థులు నిర్లక్ష్యంగా రాకపోకలు సాగిస్తున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రామానికి దూరంగా నేషనల్ హైవే 544–డి పక్కనే ఉంది. గురువారం పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ముగించుకొని విద్యార్థులు రహదారిపై ఇంటికి బయల్దేరారు. రామాపురంతో పాటు, చెర్లోపల్లె గ్రామంలో నాపరాతి గనులు అధికంగా ఉండటంతో లోడింగ్ వాహనాలు అధికంగా తిరుగుతూ ఉంటాయి. పైగా హైవే కావడంతో భారీ వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. అయితే విద్యార్థులు రోడ్డు మధ్యలో నడుస్తుండటంతో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశముంది. ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు జరిగాయి. విద్యార్థులు పట్టించుకోకపోవడంతో వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ఎంపీపీ రమాదేవి





కొలిమిగుండ్లలో జెండావందనం చేస్తున్న సీఐ రమేష్‌బాబు, సంజామలలో..తహసీల్దార్ అనిల్ కుమార్



జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జెండా ఎగుర వేస్తున్న న్యాయమూర్తి అబ్దుల్ రహిమాన్



అవుకులో.. పశువైద్యాధికారిణి భారతీ దేవి

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాల్లో పంద్రాగస్టు వేడుకలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





పంచాయతీ కార్యాలయ ఆవరణలో జెండావిష్కరణ చేస్తున్న సర్పంచ్ మెట్ల సరళ ,బనగానపల్లెలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ మానసవీణ



కొలిమిగుండ్ల కస్తూర్బాలో విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఎంఈఓ అబ్దుల్ కలాం

కోవెలకుంట్ల: బనగానపల్లె నియోజకవర్గంలో ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి జెండా ఆవిష్కరించగా ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్, ఎంపీటీసీ కర్రా గిరిజ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, ఎంపీడీఓ సయ్యదున్నీ, మండల కోఆప్షన్‌మెంబర్ దిల్‌క్‌బాషా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జూనియర్ సివిల్ జడ్జికోర్టులో న్యాయమూర్తి అబ్దుల్ రహిమాన్, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ హనుమంతునాయక్, సెబ్ కార్యాలయంలో సీఐ వర్ధనాదేవి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పవన్‌కుమార్‌రెడ్డి జెండా ఎగుర వేశారు. స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మెట్ల సరళ, జెండా ఎగుర వేయగా కార్యక్రమానికి ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యానారాయణరెడ్డి, ఈఓ గోపినాథ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీఏ సుధాకర్, ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో డీఈ సునీల్‌రెడ్డి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ హాజిమియా, సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎస్టీఓ సురేష్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ వరప్రసాద్, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏడీఈ ఖాజావలి, ఆర్టీసీ డిపోలో మేనేజర్ తిరుపతయ్య, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి జెండా ఎగురవేశారు. వెలుగు కార్యాలయంలో ఏరియా కో ఆర్డినేటర్ గురుస్వామి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రమాదేవి, గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ సౌభాగ్యలక్ష్మి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ వెంకటరామిరెడ్డి, మానవతా స్వచ్ఛంద కార్యాలయంలో డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి జెండా ఎగుర వేశారు. ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యకమాలు అలరించాయి.

సంజామల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ విజయకుమార్ రెడ్డి, సంజామల సర్పంచ్ గుండం రాజేశ్వరమ్మ జాతీయ జెండాను అవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అనిల్ కుమార్,ఏరియా పశుఆసుపత్రిలో పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ మోహన్‌రావు,ఎంఈఓ ఆఫీసులో ఎంఈఓ2 ఈశ్వర్యయ్య జెండాను ఆవిష్కరించారు. కేజీబీవీలో ప్రిన్సిపాల్ శ్రీలేఖ జెండాను ఆవిష్కరించారు.

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివి

బనగానపల్లె రూరల్ : మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు,పాఠశాలల్లో ఘనంగా జరిగాయి. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి ఎంపీపీ మానసవీణ, మండల ఉపాధ్యక్షురాలు ఎం.లక్ష్మీదేవి నివాళులర్పించి జాతీయ జెండా ఎగురవేశారు. జూనియర్ సివిల్ కోర్టులో ఇన్‌చార్జ్ జడ్జి షేక్ అబ్దుల్ రహీమాన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నారాయణరెడ్డి, సెబ్ కార్యాలయంలో సీఐ జోగేంద్ర, సీఐ గంటా సుబ్బారావు, ఫైర్ ఆఫీసర్ నరసింహులు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఈసారి యల్లమ్మ జాతీయ జెండ ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూపు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

అవుకు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ భవనంలో ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మల్లికార్జున రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ మందా గుర్రమ్మ, ఉపసర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి, అవుకు పశువైద్యశాలలో డాక్టర్ భారతీదేవి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సిబ్బంది, చల్లా భవన్‌లో వైఎస్సార్‌సీపీ నేత చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.







కోవెలకుంట్లలో గౌరవ వందనం స్వీకరిస్తున్న సీఐ హనుమంతునాయక్, బనగానపల్లెలో రక్తదాతలకు సర్టిఫికెట్ అందజేస్తున్న దృశ్యం, అవుకు రిజర్వాయర్‌లో మత్స్యకారుల సందడి,



సంజామలలో పిరమిడ్ ఆకృతిలో బాలికల విన్యాసం







బేతంచెర్లలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచెర్లలో పావురాలను ఎగురవేస్తున్న తహసీల్దార్, డీటీ, డోన్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు



ప్యాపిలిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న సర్పంచ్ లక్ష్మీదేవి

డోన్ టౌన్: స్థానిక సబ్ కోర్టు వద్ద సీనియర్ సివిల్ జడ్జి తంగమణి, జడ్జిలు జ్యోతి, రాహుల్ అంబేడ్కర్‌లతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఆర్డీఓ కార్యాలయంలో అధికారి మహేశ్వరరెడ్డి, సబ్, పట్టణ పోలీసు స్టేషన్‌లో సీఐ ఇంతియాజ్‌బాషాతో పాటు ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు మరియు ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసీ, పోస్టాఫీసు, బీఎస్ఎన్ఎల్, బ్యాంక్‌లు తదితర కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు, పలు సాంస్కృతిక కార్యాక్రమాలు ఏర్పాటు చేసి బహుమతులను అందించారు. ఎన్‌సీసీ విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించగా ఏబీవీపీ ఆధ్వర్యంలో గర్ల్స్ హైస్కూల్ బాలికలు వంద అడుగుల జాతీయ జెండాతో పట్టణంలో ర్యాలీ నిర్వహించి దేశ భక్తిని చాటుకున్నారు.

బేతంచెర్ల: స్వాతంత్ర్యం కోసం పోరాడిన దేశ నాయకుల త్యాగాలు వృథా కాకుండా అందరూ ఐక్యంగా ఉండి ఉద్యమ స్ఫూర్తితో మనదేశ అభివృద్ధికి పాటుపడాలని తహసీల్దార్ ప్రకాశ్‌బాబు, ఎంపీడీఓ వెంగన్న, సీఐ వెంకటేశ్వరరావు, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ రమేష్‌బాబు పిలుపునిచ్చారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఎంఈఓ సోమశేఖర్, ఏఓ కిరణ్‌కుమార్, విద్యుత్ ఏడీ మధుసూదన్‌రెడ్డి, ఏఈలు, ప్రకాశ్‌బాబు, సీఐ వెంకటేశ్వరరావు, నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మన్ చలం రెడ్డి, కౌన్సిలర్లు, ఓఎస్డీ రాజశేఖర్, గురుచరన్ దాస్ తదితరులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో దేశ పురోభివృద్ధికి పాటు పడాలన్నారు. చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ రమేష్‌బాబు ఆధ్వర్యంలో మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు. ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మండల ఖాజీ నూర్ అహ్మద్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. డీటీ మధు, ఆర్ఐ శ్రీదేవి, వీఆర్వోలు పాల్గొన్నారు.

సిమెంట్ నగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎస్తేరమ్మ, ఉప సర్పంచ్ మమత, ఎంపీటీసీలు శాంతి, ఇందిర, గొరుమానుకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, కొలుములపల్లెలో సర్పంచ్ చిన్న మద్దమ్మ, సీతారామాపురంలో సర్పంచ్ చిట్టి వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఎస్ రంగాపురంలో గుమ్మగాల్ల రాజు, గూటుపల్లెలో శ్రీరాములు, రహిమానుపురంలో ప్రమీలమ్మ, ఆర్.కొత్తపల్లె సర్పంచ్ మహాలక్ష్మి, ఎంపీటీసీ మునేశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.

డోన్ రూరల్: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. ఎంపీపీ జెండావిష్కరణ చేశారు. జెడ్పీటీసీ రాజ్‌కుమార్‌యాదవ్, ఎంపీడీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు. అలాగే రూరల్ పోలీస్ స్టేషన్‌లో సీఐ రాకేష్, మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కె.నాగమణి, మల్యాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ కె.రామలక్ష్మమ్మ జాతీయ జెండావిష్కరణ చేశారు. విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందించారు.

ప్యాపిలి: స్థానిక సర్కిల్ కార్యాలయంలో సీఐ వెంకటరామిరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భారతి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లక్ష్మీదేవి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ శ్రీనివాసులు తదితరులు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి పాల్గొన్నారు.





డోన్ పాతబస్టాండ్ గాంధీ విగ్రహం వద్ద వంద అడుగుల జెండాను ప్రదర్శిస్తున్న విద్యార్థులు, డోన్‌లో జెండావిష్కరణ చేస్తున్న తహసీల్దార్ కె.నాగమణి





డోన్‌లో జెండా ఎగురవేస్తున్న డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, డోన్‌లో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు

జాతీయ జెండాకు అవమానం

ప్యాపిలి: మండల పరిధిలోని గోపాలనగరం ప్రాథమిక పాఠశాలలో జాతీయ జెండాకు అవమానం జరిగింది. జెండా కట్టే విషయంలో హెచ్‌ఎం ఇక్బాల్ బాషా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీంతో జెండా తలకిందులుగా పైన ఆకుపచ్చ, కింద కాషాయం రంగుతో దర్శనమిచ్చింది. హెచ్‌ఎం జెండాను అలాగే ఆవిష్కరించి కార్యక్రమం ముగించుకుని వెళ్లిపోయారు. గమనించిన గ్రామస్తులు ఈ ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు. జాతీయ జెండా ఆవిష్కరణలో నిర్లక్ష్యం వహించిన హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ప్యాపిలిలో స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు

‘విద్యాజ్యోతి’తో ప్రతిభావంతులకు పట్టం

డోన్ టౌన్: విద్యలో రాణించిన వారికి మంచి భవిష్యత్ ఉంటుందని మండల విద్యాధికారి–2 రామనర్సప్ప, కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ నవీన్‌కుమార్ అన్నారు. పట్టణంలోని కొత్తపేట జెడ్పీ హైస్కూల్ (రోకలిబండ స్కూల్), పాతపేట పాఠశాలల్లో గురువారం కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్యాజ్యోతి పథకం ద్వారా ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ 8, 9, 10 తరగతుల్లో ప్రతిభ కనబరచిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.5 వేల చొప్పున, 5, 6, 7వ తరగతి విద్యార్థులకు రూ.3 వేల చొప్పున నగదు ప్రోత్సాహకం అందిస్తున్నట్లు చెప్పారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ ఖాజా హుస్సేన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందిస్తున్న అధికారులు

డ్రైవింగ్ స్కూల్ పనులను పూర్తిచేయాలి



డ్రైవింగ్ స్కూల్ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకుంటున్న కమిషనర్ రమాశ్రీ

డోన్ రూరల్: డ్రైవింగ్ స్కూల్ పనులు త్వరగా పూర్తి చేయాలని విజయవాడ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమాశ్రీ కాంట్రాక్టర్ నారాయణరెడ్డి, సంబంధిత అధికారులకు సూచించారు. మండల పరిధిలోని కొత్తకోట గ్రామం వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఐడీటీఆర్ (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్, ట్రైనింగ్ అండ్ రీసెర్చ్)ను గురువారం ఆమె తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని నంద్యాల డీటీఓ జి.వి.శివారెడ్డి, డోన్ ఎంవీఐ క్రాంతికుమార్, ఆర్‌అండ్‌బీ డీఈ ప్రసాద్‌రెడ్డి, జేఈ శ్రీకాంత్‌లను అడిగితెలుసుకున్నారు. పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీలైనంత త్వరగా పూర్తి చేసి, డ్రైవింగ్ స్కూల్‌ను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పనులు నత్త నడకన నడుస్తున్నాయని త్వరగా పూర్తి చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కర్నూలు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీధర్, ఆర్టీఓ రమేష్ ఉన్నారు.

నేడు సామూహిక వరలక్ష్మీ వ్రతం



బేతంచెర్ల: మండలపరిధిలోని ఆర్ఎస్ రంగాపురం శివారులో వెలసిన వైష్ణవ పుణ్యక్షేత్రమైన మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించనున్నట్లు ఉప కమిషనర్, ఆలయ ఈఓ రామాంజనేయులు తెలిపారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, మహామంగళహారతితో పాటు మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల మధ్య వరలక్ష్మీ వ్రతం నిర్వహించడం జరుగుతుందన్నారు. లోక కళ్యాణార్థం అమ్మవారి అనుగ్రహంతో నిర్వహించే ఈ వ్రతానికి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆర్ఎస్ రంగాపురం నుంచి ఆలయం వరకు ఉచితంగా ఆటోల ద్వారా ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీవ్రతం నిర్వహిస్తున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కామేశ్వరమ్మ గురువారం తెలిపారు. ఉదయం 10 గంటలకు ఉత్సవమూర్తులకు అభిషేకం తదితర పూజల అనంతరం సామూహిక వరలక్ష్మీవ్రతం, అన్నదాన కార్యక్రమం ఉంటుందని చప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందాలని కోరారు.

ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే సహించం



ఫ్లైఓవర్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరెడ్డి

డోన్ టౌన్: ప్రభుత్వ స్థలాలను కొందరు ఆక్రమించి ఇతరులకు అద్దెకు ఇచ్చి ధనార్జనకు పాల్పడితే ఉపేక్షించేది లేదని డీఎస్పీ శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఆయన గురువారం స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ.. ఫ్లైఓవర్ బ్రిడ్జితో పాటు పలు ప్రధాన రహదారుల్లో ప్రభుత్వ స్థలాలను కొందరు ఆక్రమించుకొని బంకులు, తాత్కాలిక షెడ్లు, భవనాలను ఏర్పాటు చేసి ఇతరులకు బాడుగకు ఇచ్చారన్న ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి వాటిని ప్రోత్సహించకూడదన్నారు. సొంతంగా వ్యాపారం చేసుకుంటూ జీవనం గడిపే వారికి ప్రాధాన్యత ఇస్తామని, ఎవ్వరికీ బాడుగ చెల్లించరాదన్నారు. అలాగే వ్యాపారస్తులు, ప్రజలు ఖాళీ స్థలాల్లో విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ట్రాఫిక్, ఈవ్‌టీజింగ్, గంజాయి, మట్కా, పేకాట తదితర వాటిని నియంత్రించేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే సాధారణ ప్రజల పట్ల మర్యాదగా నడుచుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద నిరుపయోగంగా ఉన్న స్థలాలను పరిశీలించారు. పట్టణ, రూరల్ సీఐలు ఇంతియాజ్‌బాషా, రాకేష్, ఎస్‌ఐ మమత తదితరులు ఉన్నారు.

జయప్రదం చేయండి

డోన్ రూరల్: ఈ నెల 19వ తేదీన డోన్ పట్టణంలో జరిగే సీపీఐ జిల్లా జనరల్ బాడీ సమావేశంలో కార్యకర్తలు, నాయకులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.రంగనాయుడు పిలుపునిచ్చారు. పట్టణంలోని నక్కిరామన్న భవనంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజినేయులు హాజరవుతారని తెలిపారు. జిల్లాలో నీటిపారుదల, అభివృద్ధి, సమస్యలపై కార్యాచరణ ఉంటుందన్నారు. అఖిలభాతర యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కిలెనిన్‌బాబు, సీపీఐ నాయకులు సుంకయ్య, రాధాకృష్ణ, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మోటారాముడు, పట్టణ కార్యదర్శి నారాయణ, మండల సహాయ కార్యదర్శి వరదరాజులు, హుసేన్ పీరా తదితరులు పాల్గొన్నారు.